## పత్రికా ప్రకటన

తేది: 20.08.2017

# మహిళల ఆత్మరక్షణ జీవన నైపుణ్యాలు అంశాలపై శిక్షణా

సమాజంలో మహిళల స్వీయ రక్షణ, జీవన నైపుణ్యాలు మరియు విద్య యొక్క విలువలు అనే అంశాలపై నగర పోలీస్ శాఖ, వాసవ్య మహిళా మండలి, విజయవాడ విన్నర్ వీల్ క్లబ్, డా॥ ఎన్.టి.ఆర్. హెల్త్ & సైన్స్ యూనివర్శిటీ మరియు ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యం మరియు యాక్సిస్ బ్యాంక్ భాగస్వామ్యంతో సంయుక్తంగా ది.17.8.17 నుండి 20.8.17 వరకు నాలుగు రోజుల పాటు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ది.20.8.17వ తేది ముగింపు కార్యక్రమంలో భాగంగా వాసవ్య మహిళా మండలిలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జాయింట్ పోలీస్ కమీషనర్ శ్రీ బి.వి.రమణకుమార్ ఐపిఎస్ గారు ముఖ్య అతిదిగా విచ్చేసినారు. ఆయన మాట్లాడుతూ.... మహిళా సమస్యల పరిష్కారం, వారి హక్కుల పరిరక్షణ, సమానత్వం కోసం ప్రతి పోలీస్‌స్టేషన్ పరిధిలో మహిళా మిత్రను, మహిళా రక్షక్ బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ అంశం ఒక్క పోలీస్ శాఖ బాధ్యతగా అనుకోకుండా ప్రజలు, సమాజంలో మహిళలు, వివిధ మహిళా ఆర్గనైజేషన్‌లు, ఎన్‌జిఓల ప్రతి ఒక్కరూ కలసి ఇదొక ఉద్యమంలా ముందుకు తీసుకువెళ్ళడం ద్వారా విజయం సాధించాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరు విలువలతో కూడిన వ్యక్తిత్వాని కలిగి ఉండాలని దానికి గాను ఆత్మరక్షణ, జీవన నైపుణ్యాలు, విలువలతో కూడిన విద్య, కమ్యూనికేషన్ స్కిల్స్, లీడర్‌షిప్ క్వాలిటీలను ప్రతిఒక్కరు తెలుసుకోవాలిని, ఇప్పటికే నగరంలో మహిళల సమస్యల పరిష్కారం కోసం విజయవాడ పోలీస్ శాఖ కృషి చేస్తున్నట్లు ప్రజల్లో ఆలోచన మొదలై చాలా వరకు అవగాహన వచ్చిందన్నారు. ముఖ్యంగా సమాజంలో పిల్లలు, వృద్దులు మరియు మహిళ గురించి ప్రత్యక చర్యలు తీసుకోవడం జరిగిందని, ఈ క్రమంలో మహిళా మిత్ర, వృద్ధమిత్ర మరియు బాలమిత్రల ద్వారా పలు కార్యక్రమాలను అమలు పరుస్తూ సమాజంలో మార్పు తీసుకువచ్చేందుకు ముందుకు వెళుతున్నట్లు తెలియజేశారు.

ఈ సందర్భంగా నాలుగు రోజులు పాటు జరిగిన తరగతులలో భాగంగా మహిళామిత్ర సభ్యులు మరియు కమిటీ మెంబర్స్‌తొ జాయింట్ కమీషనర్ గారు వారితో మాట్లాడి మీరు ఏమినేర్చుకున్నారు అని అడిగి తెలుసుకున్నారు. ఇటువంటి కార్యక్రమాలు మునుముందు కూడా జరగాలని ప్రతి ఒక్క యువత, మహిళ ఆత్మస్థైర్యంతో మెలగాలని తెలియజేశారు.

ఈ క్రమంలో శ్రీమతి చెన్నుపాటి విద్యా గారి ఆధ్వర్యంలో వాసవ్య మహిళా మండలి ద్వారా మహిళల సామాజిక సమస్యల పరిష్కారాన్ని ఒక ఉద్యమంలా ముందుకు తీసుకువెళ్తూ, నగర పోలీస్ శాఖకు సహకరించడం అభినందనీయమని కొనియాడారు. నూతన అమరావతి రాజధానిలో విజయవాడను సురక్షిత మరియు నేరరహిత నగరంగా తీర్చిదిద్దేందుకు శక్తివంచన లేకుండా కృషి చేయడం జరుగుతుందన్నారు. ఇది ఒక్క విజయవాడలోనే కాకుండా ఆంధ్రరాష్ట్రంలోని మొత్తం 13 జిల్లాలో కూడా ఈ కార్యక్రమాని ముందుకు తీసుకువెళ్ళాలని ఇందుకు ప్రతి ఒక్కరి సహకారం అవసరమన్నారు.

అనంతరం మహిళల స్వీయ రక్షణ, జీవన నైపుణ్యాలు మరియు విద్య యొక్క విలువలు అనే అంశాలపై ప్రసంగించి అవగాహన కలిగించడం జరిగింది. ఈ సందర్భంగా పిల్లలు, యువత, మహిళలకు ఆత్మ రక్షణ, జీవన నైపుణ్యాలు, విలువలు అంశాలపై కరదీపిక పుస్తకాన్ని అందరికి అందించడం జరిగింది.

కార్యక్రమంలో జాయింట్ పోలీస్ కమీషనర్ శ్రీ బి.వి.రమణకుమార్ ఐపిఎస్, మహిళా మండలి శ్రీమతి చెన్నుపాటి విద్య, శ్రీమతి డా.కీర్తి, శ్రీమతి జి.రేవతి, శిక్షకులు శ్రీమతి వి.లక్ష్మి (బ్లాక్ బెల్ట్), శ్రీ రవి (బ్లాక్ బెల్ట్), శ్రీ నారాయణ, విజయవాడ లా & ఆర్డర్ డిసిపి డా॥ శ్రీ గజరాజ భూపాల్ ఐపిఎస్, వాసవ్య మహిళా మండలి, విన్నర్ వీల్ క్లబ్, డా॥ ఎన్.టి.ఆర్. హెల్త్ & సైన్స్ యూనివర్శిటీ ఎన్ఎస్ఎస్ శ్రీ రమణమూర్తి గారు, యాక్సిస్ బ్యాంక్ వారు, నగరంలో విధులు నిర్వహిస్తున్న ఏసిపిలు శ్రీ నాయుడు గారు, శ్రీ ఎన్.సత్యానందం గారు, ఇన్‌స్పెక్టర్లు, మహిళా మిత్ర కోఆర్డినేటర్లు, మహిళా మిత్ర సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

-- xx --